ప్రజాశక్తి
శుక్రవారం 19 ఏప్రిల్ 2024
8 పేజీలు



కర్నూలు

నంద్యాల

నామినేషన్ల పర్వం ప్రారంభం

- తొలి రోజు 20 నామినేషన్లు - కర్నూలు జిల్లాలో 11, నంద్యాల జిల్లాలో 9

సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల పర్వం గురువారం నుండి ప్రారంభమైంది. తొలి రోజు కర్నూలు జిల్లాలో 11 నామినేషన్లు, నంద్యాల జిల్లాలో 9 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు పార్లమెంట్ స్థానానికి 3, కర్నూలు అసెంబ్లీ స్థానానికి 2, కోడుమూరు అసెంబ్లీ స్థానానికి 2, ఎమ్మిగనూరు స్థానానికి 3, ఆదోని అసెంబ్లీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలయ్యాయి.

ఎన్నికల అధికారి సృజనకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు

రిటర్నింగు ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పార్లమెంట్ స్థానానికి 2, శ్రీశైలం అసెంబ్లీ స్థానానికి 4, నంద్యాల అసెంబ్లీ స్థానానికి 3 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు పార్లమెంటు స్థానానికి టిడిపి తరపున బస్తిపాటి నాగరాజు, ఆయన భార్య బస్తిపాటి జయసుధ, స్వాతంత్ర అభ్యర్థి

వార్త 3లో

రిటర్నింగు ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

రిటర్నింగు ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న వైసిపి శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి

పాణ్యం అభివృద్ధికి

సిపిఎంను గెలిపించండి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గ తరపున ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి డి.గౌసుదేశాయిని గెలిపిస్తే ఈ నియోజకవర్గం అభివద్ధి చెందుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం కర్నూలు నగరంలోని సోమిశెట్టి నగర్‌లో 19, 20,21 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నగర నాయకులు బి.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఏ.గఫూర్ , అభ్యర్థి డి గౌసే దేశాయ్ మాట్లాడారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని దానికి తొత్తులుగా మారిన వైసిపి,టిడిపి పార్టీలను ఓడించలన్నారు. పాణ్యం నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని,19, 20, 21 వార్డులలో మంచినీటి సమస్య విపరీతంగా ఉందన్నారు. చాలా ఏరియాలలో సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మించలేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు జగనన్న ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తామని, కాలనీలే కట్టిస్తామని

వార్త 3లో

నేటి నుంచి షర్మిల బస్సు యాత్ర

- ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, కర్నూలులో పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఈనెల 19న కర్నూలు జిల్లాలో బస్సు యాత్ర ప్రారంభం కానుంది. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చేపట్టిన న్యాయ యాత్రలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ నుండి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించి గురువారం రాత్రి ఆలూరులో బస చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆలూరులోసభ ఉంటుందని, అనంతరం ఆదోనిలో సాయంత్రం 4 గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఎమ్మిగనూరులో సాయంత్రం 6 గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహించిన అనంతరం యాత్రను ఆపివేసి కడపకు బయలుదేరి వెళ్తారు. 20న కడపలో

వార్త 3లో

మాట్లాడుతున్న ఆర్‌యు వీసీ ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్ కుమార్

గ్రంథాలయాలు సమాజ నిర్మాణానికి పునాదులు

- ఆర్‌యు వీసీ సుధీర్ ప్రేమ్ కుమార్
- ప్రతి విద్యాలయానికి గ్రంథాలయం ప్రాణం వంటిది

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

గ్రంథాలయాలు మహోన్నత సమాజ నిర్మాణానికి పునాదులని రాయలసీమ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రూసా నిధులతో నిర్మించిన నూతన లైబ్రరీ, సెమినార్‌హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విసి మాట్లాడుతూ ప్రతి విద్యాలయానికి గ్రంథాలయం ప్రాణం అంటిదని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని మేధావులుగా తయారై సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. గౌరవ అతిథులుగా కళాశాల సిపిడిసి సభ్యులు మాబు సాహెబ్, సర్వోత్తమ్ రెడ్డి, రామిరెడ్డి, కుమార్‌గౌడ్, చిట్టిబాబు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని, కళాశాల మౌలిక సదుపాయాల విషయంలో ఏ సమస్యలు ఉన్నా ఎల్లప్పుడూ మేము తోడు ఉంటామని

వార్త 3లో

40 వేల జనాభాకు స్మశాన వాటిక లేదు

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న అశోక్‌కుమార్‌రెడ్డి

బోయినపల్లిలో శ్రీరామ నవమి ఆటల పోటీలు

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని బోయినపల్లి గ్రామ సర్పంచ్ శివ జ్యోతి , వైఎస్ఆర్ యువజన విభాగ జాయింట్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో పలు పందేలను నిర్వహించారు. వాటిలో బండలాగుడు పందేలను నిర్వహించారు. వాటిలో మొదటి బహుమతి బోయినపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు ఎద్దులు రూ.10016 లు, రెండవ బహుమతి రూ.5016 లద్దగిరి రామదాసు ఎద్దులు నిలిచాయి. పరుగు పందేలలో మొదటి విజేతగా సిద్దెనగట్టు నవీన్ రెండో విజేతగా లక్ష్మీపురంకు చెందిన దినకర్ నిలిచారు. గుండు పందెంలో మొదటి విజేతగా ఉలిందకొండ గ్రామానికి చెందిన మనోహర్ రెండవ విజేతగా గోసాని పల్లెకు చెందిన అర్జున్ గెలుపొందారు. సంధే పందేలలో పసుపల గ్రామానికి చెందిన హుస్సేన్ రెండో విజేతగా పుల్లగుమ్మి సుధాకర్ నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

యుపివిసిలో సింటాకు సాటి రాదు ఏదీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గల వెంటో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత సత్యనారాయణ గురువారం విలేకరులతో మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతి సామాన్యుడి కల. తన ఇల్లు ఎంతో అందంగా , ధృడంగా ఉండాలని కోరుకుంటాడు. ఇంటికి ప్రధానంగా కావాల్సింది కిటికీలు, డోర్లు. ఇప్పుడు కిటికీలు , డోర్లు చదలు పడతాయని గాని వర్షానికి తడిచి ఉబ్బుతాయని, కాలిపోతాయని భయపడాల్సిన అవసరం లేకుండా మా యుపివిసి విండోస్ రూపొందించబడ్డాయి. 20 సంవత్సరాల గ్యారెంటీ, లైఫ్ టైం ఫ్రీ సర్వీస్ ఇస్తున్నామని, మేము ఇచ్చి అన్ని విండోస్‌కు , డోర్స్ కు ఫుల్ లెన్త్ ఐరన్ వేస్తామన్నారు. మా దగ్గర 80,88,91,108 సిరీస్ విండోస్ ఉన్నాయని, వీటితోపాటు ఎపిఎస్ డోర్స్ కూడా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకుంటా రని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకుడు జెసితో భేటీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు, పాణ్యం, కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకుడు అరిందం ముఖోపాధ్యాయ గురువారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ , పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపరెడ్డి మౌర్య తోభేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

నామినేషన్ సమర్పించిన దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల నామినేషన్లు భాగంగా నామినేషన్ల తొలి నామినేషన్ సెట్టును గురువారం కోడుమూరు టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి విజయవంతంగా సమర్పించారు. ఈ మేరకు ఆయన కర్నూలు ఆర్‌డిఓ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి టిడిపి సీనియర్ నేత డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమర్పించారు. దస్తగిరి మాట్లాడుతూ ఎన్నికల సర్వే నివేదికలన్నీ ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమిదే విజయం అని ముక్తకంఠంతో చెపుతున్నాయన్నారు. వార్ వన్ సైడే అని అది టిడిపిదేనని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి శ్రేణుల్లో కదనోత్సాహం పరవళ్ళ తొక్కుతోందన్నారు. ఈ సందర్భంలో నామినేషన్లు సమర్పిస్తోన్న టిడిపి అసెంబ్లీ అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు. విష్ణు సేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో వెంటాడుతున్న సమస్యలు
ఇంటింటి ప్రచారంలో సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వీకర్ సెక్షన్ కాలనీలో 40 వేల జనాభా ఉన్నా స్మశాన వాటిక లేకపోవడం దారుణమని సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు అన్నారు. గురువారం కర్నూలు కార్పొరేషన్‌లో ఉన్న పాణ్యం నియోజకవర్గ పరిధిలోని 36 ,37 వార్డుల పరిధిలోని బీడీ వర్కర్స్ కాలనీ. పచ్చ బిల్డింగులు ప్రాంతంలో ఇండియా వేదిక కాంగ్రెస్ ,సిపిఐ, పార్టీలు బలపరుస్తున్న సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి .గౌస్ దేశాయ్ ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు. జిల్లా కమిటీ సభ్యులు ఎన్.అలివేలు.కె, అరుణ లు మాట్లాడారు. 40 వేల జనాభా ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలో స్మశాన వాటిక కూడా లేకపోవడం చాలా దారుణమని అన్నారు. మనిషి చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి పేదలు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. గత 15 సంవత్సరాలుగా అధికారులకు అనేక విజ్ఞప్తులు సిపిఎం చేసినా సర్వేలు చేయడానికి మాత్రమే పరిమితం అయ్యారు తప్ప స్మశాన వాటిక సమస్యను పరిష్కరించలేదన్నారు. అందుకే ఈ ప్రాంత ప్రజలందరూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం ను గెలిపించాలని కోరారు. గతంలో సిపిఎం ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఏ. గఫూర్ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఏ ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. వీధుల్లో తిరుగుతున్న సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ గెలవడం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ,ప్రజాసంఘాల నాయకులు కెఎస్ .పద్మ, ఎస్.సత్యం. ఎం. జమ్మన్న, ఎం.భాస్కర్. జానీ. ఎస్ఎండి .షరీఫ్. ఎస్.నయీమ్. డి.అబ్దుల్ దేశాయ్. గుర్రప్ప, అబ్దుల్లా , రసూల్ కాతున్, బీబి, స్థానిక కార్యకర్తలు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో సిపిఎం అభ్యర్థి తరుపున ప్రచారం చేస్తున్న రాముడు, అలివేలు , తదితరులు

టిడిపి ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు నామినేషన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు ఎంపి స్థానాన్ని భారీ మెజార్టీతో గెలవబోతున్నామని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. టిడిపి ఎంపి అభ్యర్థిగా నాగరాజు తొలి నామినేషన్ దాఖలు చేశారు.. కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కర్నూలు కలెక్టర్ జి.సృజనకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.. అనంతరం మీడియాతో మాట్లాడిన నాగరాజు ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని అన్నారు. అన్ని రంగాలను జగన్ నాశనం చేసారని ఆరోపించారు...పథకాలు, నవరత్నాల పేరుతో జగన్ రూ.13 లక్షల కోట్లు అప్పు చేసి, ఒక్కొక్కరి పై 2లక్షల అప్పు మోపాడన్నారు. ఈ నామినేషన్స్‌తో వైసిపి ప్రభుత్వం గద్దె దించేందుకు బీజం పడిందన్న నాగరాజు.. మే 13న జరిగే పోలింగ్ రోజు మంచి పాలన చేసే టిడిపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఇక కర్నూలు కరువు, వలసలకు నిలయంగా మారిందన్నారు. తాను ఎంపిగా గెలిచిన వెంటనే వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసి కరువు, వలసలను నివారిస్తామని, పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తామని హామీ ఇచ్చారు.

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని బొగ్గుల దస్తగిరి అన్నారు. సి బెలగల్ మండలం గొల్లల దొడ్డి గ్రామంలో టిడిపి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాన్ని అందజేసి ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సామాధికారంలోకి వస్తే ఈ పథకాలలోని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఇవే కాకుండా మండల పరిధిలో స్థానిక సమస్యలు ఎలాంటివి ఉన్నా పరిష్కరిస్తామని నియోజకవర్గ అభివృద్ధికి వచ్చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఖాజావలి, భాస్కర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, కెసి. లింగన్న, రంగన్న, కృష్ణ, బాషా, రమేష్, మండల నాయకులు తిమ్మప్ప,వీరన్న గౌడ్, బాలాజీ వెంకటేష్, ధనుంజయ్, రాజు, రాముడు, వీరన్న, కొత్తకోటహరి,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

బిజెపిని దాని తొత్తులు వైసిపి ,టిడిపిలను ఓడించండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పాణ్యం

బిజెపి దాని తొత్తులుగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపిలను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఇండియా కూటమి పాణ్యం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయిని గెలిపించాలని కోరుతూ పాణ్యం సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ప్రతాప్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ప్రభాకర్ రెడ్డి , సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.నాగరాజు, నాయకులు మద్దులు, కెఎండి గౌస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎ.రాజ శేఖర్, సుబ్బరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుధాకర్ పాల్గొన్నారు. కె.ప్రభాక రెడ్డి, గౌస్‌దేశాయ్, టి. రమేష్ కుమార్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్ముతోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన బిజెపికి ప్రత్యక్షంగా,పరోక్షంగా మద్దతు తెలుపుతున్న వైసిపి టిడిపి పార్టీలను ఓడించాలన్నారు. దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఎంను గెలి పించాలని కోరారు. పాణ్యం నియోజక వర్గంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, శ్రీధర్ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు మధు. సుందరమ్మ శ్యామల , ప్రసాదు , మద్దిలేటి పాణ్యం మండలంలోని అన్ని గ్రామాల సిపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థిని పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామకృష్ణ కోరారు. గురువారం లక్ష్మీపురం, దుపాడు, పందిపాడు, తిరుమలగిరి గ్రామాల సిపిఎం పార్టీ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి కె. మధు అధ్యక్షతన నిర్వహించారు. జి. రామకృష్ణ మాట్లాడుతూ ఇండియా వేదికలో ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గంలో కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దుర్మార్గమైన బిజెపి దానికి అంట కాగిన తెలుగుదేశం, జనసేన, నియంతృత్వ వైసిపిని ఓడించాలన్నారు. కర్నూల్ సిటీ లో తాగునీటి శాశ్వత పరిష్కారానికి 2004 లో సిపిఎం ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ 500 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేశారన్నారు. కల్లూరు మండలం లో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగాయన్నారు. ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాల్లో సోలార్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన వారికి న్యాయమైన నష్టపరిహారం అందే వరకు పోరాటం నిర్వహించి రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పించామన్నారు. ఇవి కాక నియోజకవర్గంలో అనేక సమస్యలపై పాణ్యం నుండి కర్నూలు వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీసి రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎంకు ఉందన్నారు. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయలేని వారు ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. మండలం లో చిన్న రాయని తిప్ప రిజర్వాయరుకు కాలువలు ఏర్పాటు చేసినట్లయితే పదివేల ఎకరాలకు నీటి లభ్యత దొరుకుతుందని, హంద్రీ నదికి హంద్రీ నీవా నుండి నీళ్లు వదిలినట్లయితే వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు వీటి అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయలేదన్నారు. ప్రజావాణిని శాసనసభలో వినిపించడానికి ఒకసారి సిపిఎంకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయుడు, గోపాల్, నారాయణ, చిరంజీవి, పందిపాడు శీను తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి.రామకృష్ణ

ఘనంగా శ్రీకవీంద్ర తీర్థుల ఉత్తరారాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శ్రీకవీంద్ర తీర్థుల ఉత్తరారాధనను ఘనంగా నిర్వహించారు. గురువారం కర్ణాటక రాష్ట్రంలోని నవ బృందావన గడ్డలో కొలువైన శ్రీకవీంద్ర తీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అందంగా అలంకరించారు. అనంతరం గంగావతి పట్టణంలోని నంజనగూడ శ్రీరాఘవేంద్రస్వామి మఠాన్ని సందర్శించి అక్కడ రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు, సంస్థాన విగ్రహాలకు పెరుగుతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించి భక్తులకు ముద్రాదరణతో ఫల మంత్రాక్షితలు అందజేసి ఆశీర్వదించారు.

మండలాభివృద్ధికి కృషి

- ఎంపిపి శ్రీవిద్య

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపిపి శ్రీవిద్య ఆయా శాఖల అధికారులను, ప్రజా ప్రతినిధు లను కోరారు. గురువారం పెద్దకడ బూరులోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఒ జనార్ధన్ ఆధ్వర్యంలో ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా చేతిపంపులు మరమ్మతులకు వచ్చి ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు. అలాగే విద్యుత్ సరఫరాలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కావడంతో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలని, అనవసరపు కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వేతనాలు సకాలంలో అందేలా చూడాలని కోరారు. జడ్‌పిటిసి రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు ముత్తమ్మ, ఇర్ఫాన్ దేశాయ్, ఎఇలు సాయికుమార్, వేణుగోపాల్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీవిద్య

గ్రంథాలయాలు సమాజ నిర్మాణానికి పునాదులు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఆర్.సునీత మాట్లాడుతూ ఈ కళాశాల ఎన్నేళ్ల నుంచో ఎదురుచూస్తున్న రూసా నిధులతో నిర్మించిన గ్రంథాలయం, సమావేశ భవనం ప్రారంభం కావడం ఆనందంగా ఉందని అన్నారు. గ్రంథాలయ సదుపాయం ఒక విద్యార్థులకే కాకుండా నందికొట్కూరులోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రంథాలయాధికారి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ నగరంలోనే ప్రఖ్యాతి చెందిన నూతన భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారన్నారు. సదస్సు సంచాలకులు డాక్టర్ ఎం.అన్వర్ హుస్సేన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
I.A.No. 13/2024 in C.M.A NO. 4 /2024

Between
1. Smt. Boya Mekala Lakshmi
2. Boya Mekala Anjinaiah.
...Appellants/petitioners
Vs
Boya Veeresh. ...Respondent

To:-
Boya Veeresh son of Boya Narayana, agriculturist, Tharapuram village in pedda Kadabur Mandal in Kurnool district.

The above named petitioners have filed the above I.A. for grant of stay of operation of the interim injunction order granted in I.A.No.4/2024 in O.S.No.4/2024 or in the alternative to suspend the said order against you and the same is. posted to 25-04-2024 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the aforesaid date at 10-30 A.M., failing which you will be set exparte.

Sd/-G.V. Desai
Advocate for petitioners.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E. P. No.44/2022 In O S. No.84/2017

యర్రం నరసింహారెడ్డి,
S/o. పుల్లారెడ్డి, వయసు 50 సం॥,
హిందూ, వ్యవసాయం,
H.No.2-19, టి.లింగందిన్నె గ్రామం,
రుద్రవరం మండలం,
నంద్యాల జిల్లా. (కర్నూలు జిల్లా) ...D Hr

V/S

1) అన్నం శ్రీదేవి,
W/o. శ్రీనివాస రెడ్డి,
D/o.లేట్ సోముల రామసుబ్బారెడ్డి,
వయస్సు 38 సం॥, హిందూ హౌస్ వైఫ్,
బృందావనం కాలని,
ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం
నంద్యాల జిల్లా. (కర్నూలు జిల్లా) ...2వ J Dr

2వ J Dr కు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు

DHr, JDr అయిన నీపై డిక్రీ బాకీ వసులు కోరి E.P దాఖలు చేసి ఉన్నందున సదరు E.P లో నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 29-04-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షపణలు తెలుపుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా E.P తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 29-04-2024

ఇట్లు
బి. నీలకంఠేశ్వరం,
కె. వెంకటేశ్వర్లు,
DHr తరపున అడ్వకేట్,
ఆళ్లగడ్డ.

బీసీవై పార్టీ ఎంపీ అభ్యర్థిగా అర్జున్

ప్రజాశక్తి- ఆలూరు

బీసీవై పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థిగా తనను నియమించిన బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు ఎంపీ అభ్యర్థి వాల్మీకి అర్జున్ (ఎల్లార్తి) కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. యువత రాజకీయాల్లోకి రావాలనే దృఢ సంకల్పంతో తనకు చిన్న వయస్సులో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. యువతను ప్రోత్సహిస్తూ తనకు ఇచ్చిన అవకాశంతో జిల్లా ప్రజల అభ్యున్నతికి, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలందరూ తనకు తోడుగా ఉండి భారత చైతన్య యువజన పార్టీ చెరుకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం

ప్రజాశక్తి - చిప్పగిరి

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని నేమకల్లు గ్రామంలో సీతారాముల కల్యాణ రథోత్సవం గురువారం కనులపండువగా సాగింది. వేకువజామునే వేద పండితులు బెల్డోన రామనాథ్ శాస్త్రి స్వామి, రాము స్వామి ఆధ్వర్యంలో సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో సాయంత్రం అశేష జనవాహిని మధ్య సీతారాముల కల్యాణం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. తోలుబొమ్మల నృత్యం, కోలన్నలాట పలువురిని ఆకట్టుకున్నాయి. యువత రంగుల పౌడర్ వేసుకుంటూ నృత్యం చేశారు. రథోత్సవానికి ముఖ్యఅతిథిగా వైసిపి ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎస్ఐ మహ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కల్యాణ రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేటి నుంచి షర్మిల బస్సు యాత్ర

మొదటి పేజీ తరువాయి...

నామినేషన్ వేసిన అనంతరం సాయంత్రం 6 గంటలకు తిరిగి కర్నూలు జిల్లాకు వస్తారు. కోడుమూరులో కోట్ల సర్కిల్‌లో కార్నర్ మీటింగ్ ఉంటుందని అనంతరం కర్నూలులో రాత్రి బసచేస్తారు. ఆదివారం ఉదయం10 గంలకు యాత్ర ప్రారంభమై బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్, శ్రీరామ టాకీస్, ఐదు రోడ్ల సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, గౌసియా హాస్పిటల్, కొండారెడ్డి బురుజు, పాత బస్టాండ్, కింగ్ మార్కెట్, గడియారం హాస్పిటల్, చౌకులో మీటింగ్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, జమ్మిచెట్టు, జోహారాపురం, వెంకాయపల్లి, గార్గేయపురం మీదుగా యాత్రను కొనసాగిస్తారు. అనంతరం అక్కడి నుండి నేరుగా నంద్యాల జిల్లాలోకి ప్రవేశించి నందికొట్కూరు నియోజకవర్గంలో పర్యటిస్తారు.

నామినేషన్ల పర్వం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

టి.బీచుపల్లి నామినేషన్ వేశారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున షేక్‌ఖలీల్ అహ్మద్, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున గాజుల అబ్దుల్ సత్తార్, కోడుమూరు అసెంబ్లీ స్థానానికి టిడిపి తరపున బొగ్గుల దస్తగిరి, వైసిపి తరపున ఆదిమూలపు సతీష్, ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున బుట్టా రేణుక, టిడిపి తరపున బివి.జయనాగేశ్వరరెడ్డి, బైరెడ్డి నిత్యాదేవి, ఆదోని అసెంబ్లీ స్థానానికి బహుజన్ సమాజ్ పార్టీ తరపున అమిల్వాలే ఆసియా భాను నామినేషన్లు దాఖలు చేశారు. తొలి రోజు పాణ్యం, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు స్థానాలకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. తొలి రోజు నంద్యాల జిల్లా వ్యాప్తంగా తొమ్మిది మంది నామినేషన్లను దాఖలు చేశారు. నంద్యాల పార్లమెంటు స్థానానికి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున మహమ్మద్ అతుల్లా ఖాన్, బహుజన సమాజ్ పార్టీ తరపున చిన్న మౌలాలి నామినేషన్ దాఖలు చేశారు. శ్రీశైలం అసెంబ్లీ స్థానానికి వైసిపి తరపున శిల్పా చక్రపాణి రెడ్డి, టిడిపి తరపున బుడ్డా రాజశేఖర రెడ్డి, బుడ్డా శైలజ, జాతీయ చేతి వత్తుల ఐక్య వేదిక పార్టీ తరపున సి.నాగేశ్వర రావు నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల అసెంబ్లీ స్థానానికి స్వాతంత్ర అభ్యర్థులుగా విష్ణువర్ధన్ రెడ్డి, బి.శ్రావణ కుమార్, షేక్ మహమ్మద్ ఫాజిల్ నామినేషన్ దాఖలు చేశారు. ఆళ్లగడ్డ, నందికొట్కూరు, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాలకు తొలి రోజు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

పాణ్యం అభివృద్ధికి సిపిఎంను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి...

తెలిపారని, గతంలో కట్టించుకున్న గృహ రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు చేశారని విమర్శించారు, ప్రజా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా వందల సార్లు బటన్ నొక్కాను మరి రెండు సార్లు నాకు బటన్ నొక్కండి అని మరోసారి మోసం చేయడానికి సిద్ధంగా ఉన్న వైసీపీని,అదేవిధంగా అమలు చేస్తూ ఉద్యోగ కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి, దాని మద్దతు పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీలను ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పి ఎస్ రాధాకష్ణ,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మారెళ్ళ విజయ్,సిపిఎం పార్టీ నాయకులు సుభాన్, నరసింహులు, రామకష్ణ,రత్నమ్మ నాయకులు జనార్దన్, మహమూద్,ఈరన్న,మాలిక్,దాస్, సీతమ్మ,పెదబాబు, చిన్న మాలిక్, లక్ష్మన్న, మాసుం, విశ్వనాథం వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్స్ అగు చోలమండలం ఇన్‌వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెని లిమిటెడ్, కర్నూలు వారి తరపున తెలియజేయడమేమనగా KAVETI RAJABABU, S/o. KAVETI YERRANNA, R/o. H.No. 13-315, Kotapeta, Bethamcherla, గారు లోను కొరకు నా క్లయింట్ ఫైనాన్స్ కంపెనీ సంప్రదించినారు సదరు లోనుకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ అనగా రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1665/1993 తేది 15/12/1993 గల డాక్యుమెంట్లు పోయినదని తెలిపినాడు. సదరు డాక్యుమెంట్ బేతంచర్ల కొటపేట సర్కారు పుంజి స.నెం. 406/బి2బి గల ప్లాట్ సంబంధించిన దస్తావేజులు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైన తెలిపిన డాక్యుమెంట్లకు సంబంధించి ఎవరికైనను ఎలాంటి హక్కు అధికారములు, తాకట్లు వగైరాల హక్కలు ఉన్నను ఈ తేది నుండి వారం రోజులపోపల నాకు తగిన ఆధారంతో మీ అభ్యంతరములు తెలుపుకొనగలరు, లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని KAVETI RAJABABU గారికి లోను మంజూరు చేయబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
డా॥ మాలిక్ బాష షేక్,
ఆఫీస్ : 64/71, గ్రౌడ్ ఫ్లోర్, ఎస్. నాగప్ప వీధి,
మున్సిఫ్ కోర్టు రోడ్, కర్నూలు. సెల్ : 9014114204

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No.39/2022 In O.S. No.216/2018

అబ్బాసు భాస్కరరావు,
S/o. నాగేశం, వయసు 60 సం॥,
హిందూ, రిటైర్ట్ ఉద్యోగి, N.G.O.కాలని,
నంద్యాల గ్రామం మరియు మండలం,
నంద్యాల జిల్లా. .... D Hr

V/S

1) ఆకుల లక్ష్మి దేవి,
W/o.లేట్ సుబ్రహ్మణ్యం,
వయస్సు 50 సం॥, హిందూ, హౌస్‌వైఫ్,
H.No.28 –1052, దేవనగర్,
నంద్యాల టౌన్ మరియు మండలం,
నంద్యాల జిల్లా.
2) ఆకుల సుమంత్ సాయి,
S/o. లేట్ సుబ్రహ్మణ్యం, వయస్సు 25 సం॥,
హిందూ, వ్యాపారం H.No.28-1052,
దేవనగర్, నంద్యాల టౌన్ మరియు మండలం,
నంద్యాల జిల్లా. ... J.DRs

2,3వ JDrs కు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు

D Hr, J Drs అయిన నీపై డిక్రీ బాకీ వసులు కోరి E.P. దాఖలు చేసి ఉన్నందున సదరు E.P.లో మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 25-04-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షపణలు తెలిపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షంగా E.P. తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :25-04-2024

ఇట్లు
బి. నీలకంఠేశ్వరం,
కె. వెంకటేశ్వర్లు,
D Hr పరం అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

టిడిపిలో చేరుతున్న వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్

వైసిపి పతనం తప్పదు : ఫరూక్

- వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో వైసిపికి ఎదురు దెబ్బ తగులుతోందని, రోజు రోజుకు ఆ పార్టీ నాయకులు టిడిపిలోకి వస్తున్నారని, వైసిపి తప్పదని ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ బెండకాయల ఇస్మాయిల్, అబ్దుల్ హమీద్, ఇషాక్, సలాం, కరీం బాషాతో పాటు 200 మంది వైసిపి నాయకులు టిడిపి నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నాయకులను, కార్యకర్తలను విస్మరించిన పార్టీ వైసిపి అన్నారు. ఈ దెబ్బతో నంద్యాలలో వైసిపి ఖాళీ కావడం ఖాయమని, టిడిపి విజయ దుందుభి మోగించడం తథ్యమన్నారు. ప్రజలందరూ గమనించి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్‌కి, ఎంపీగా బైరెడ్డి శబరికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప్పరి సురేష్, మిద్దె ఉసేని, ఉప్పరి సుబ్రహ్మణ్యం, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో గెలుపు మాదే : కెవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

డాక్టర్ కెవి సుబ్బారెడ్డి

ఆళ్లగడ్డలో గెలుపు తెలుగుదేశం పార్టీదేనని ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిశీలకులు డాక్టర్ కెవి సుబ్బారెడ్డి అన్నారు. ఆళ్లగడ్డలో గురువారం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిశీలకునిగా తనను నియమించిన టిడిపి అధినేత చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధిని పట్టించుకోకుండా అవినీతి కబ్జాలతో కోట్లు గడించిన ఎమ్మెల్యేను ఓడించడానికి జనసేన నాయకులు ఇరిగెల సోదరులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అంకురార్పణగా భావిస్తున్నామన్నారు. వైసిపి అభ్యర్థులకు ఉన్నంత ధన బలం తమకు లేకున్నా వారు సాగించిన రాక్షస పాలన మూలంగా ఇబ్బందులకు గురైన ప్రజల బలం తమతో ఉందన్నారు. గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

వైసిపిని సాగనంపాలి : బిసి మనోరమ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సిఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజలపై మోయలేని భారాలు వేశారని, ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి కుమార్తె బిసి మనోరమ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎం.రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డిని, ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రచార కార్యదర్శి ఎంవి.శివరామిరెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, కృష్ణ, రంగారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి, సత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్, రామ్మోహన్ నాయక్, కెపి వెంకటేశ్వర్లు, జయలక్ష్మి రెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ మనోరమరెడ్డి

శ్రీశైలం నియోజకవర్గంలో 4 నామినేషన్లు

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా మొదటి రోజు గురువారం నాలుగు నామినేషన్లు వచ్చాయి. టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి స్థానిక ఆర్ఓ కార్యాలయంకు వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆయన పలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈయనతోపాటు మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ఉన్నారు. శ్రీశైలం నియోజవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా చక్రపాణి రెడ్డి నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించారు. నామినేషన్ ప్రక్రియలో ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బుడ్డా శైలజ తన నామినేషన్ పత్రాలను అందించారు. స్వతంత్ర అభ్యర్థిగా చింతా నాగేశ్వరరావు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును డిఎస్‌పి శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు.

రాష్ట్రం బాగు కోసం ఉమ్మడి పొత్తు

- జనసేన పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రంలో రానున్నది కూటమి ప్రభుత్వమేనని, రాష్ట్ర బాగు కోసమే ఉమ్మడి పొత్తు పెట్టుకున్నట్లు జనసేన ఆళ్లగడ్డ తాలూకా ఇన్‌చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో జనసేన పార్టీ తాలూకా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఇరిగెల రాంపుల్లారెడ్డి అధ్యక్షతన ఇరిగెల సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియకు జనసేన పార్టీగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తీర్మానం చేశారు. ఇరిగెల మాట్లాడుతూ సీనియర్ నాయకులు బైరెడ్డి చొరవతో అందరం కలిశామని, ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తామన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పవన్ కళ్యాణ్‌దే అన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డిని లండన్‌కు పంపించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ కల్తీ విత్తనాలకు నంద్యాలను కేంద్రంగా మార్చిన ఘనత ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిదేనన్నారు. తాను ఎంపీగా ఎన్నికైతే తంగడంచలో అగ్రికల్చర్ పార్కును ఏర్పాటు చేస్తానన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కెవి సుబ్బారెడ్డి, ఏరాసు ప్రతాప్ రెడ్డి, సిపి శ్రీనివాసరెడ్డి (వాసు), జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల రామచంద్ర రెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, చెరుకుచర్ల రఘురామయ్య, బిజెపి తాలూకా నాయకులు బోరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు డేవిడ్, సుందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఇరిగెల సుధాకర్ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, పసుల నరేంద్ర, మాబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూమా అఖిల ప్రియ

మాట్లాడుతున్న ఇరిగెల

మంచి చేశామనిపిస్తేనే ఓటు వేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

'మీకు మంచి చేశామని అనిపిస్తేనే వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి' అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. గురువారం కోయిలకుంట్ల మండలం వెలగటూరు గ్రామంలో ఎమ్మెల్యే, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కర్ర గిరిజ, కోవెలకుంట్ల మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **40 కుటుంబాలు వైసిపిలో చేరిక :** సంజామల మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వైసిపిలో చేరిన బెల్లం శ్రీరాములు, బెల్లం మోహన రాజు ,బెల్లం అబ్రహం, బెల్లం పుల్లయ్య, బెల్లం దేవసాయం, బెల్లం యాకోబు, యేసుదాసు, మునయ్య, లక్ష్మయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, బొరుగుల ప్రసాద్, రఘునాథరెడ్డితో పాటు మరికొందరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, మళ్లీ సిఎంగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి గిద్దలూరు బత్తుల రామచంద్ర రెడ్డి, కాటసాని ఎల్లారెడ్డి, కాటసాని జయరామిరెడ్డి, తెలుగు పెద్దయ్య, రామభద్రునిపల్లె యంగన్న, వడ్డే రమణ, తెలుగు వెంకటేశ్వర్లు, ఉమ్మల రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మల్కి పక్కీర్‌సా, ఈడిగ గంగాధర్‌లు పాల్గొన్నారు. **రుద్రవరం :** ఆళ్లగడ్డలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని గంగుల సారికమ్మ అన్నారు. మండలంలోని కోటకొండ, కే కొత్తూరు గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి, తన భర్త గంగుల బిజేంద్ర రెడ్డిని మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సర్పంచి డేగాని వెంకటేష్, నాయకులు రామకష్ణ, సంజీవకర్ణ, అంకన్న, స్వామి దాసు పాల్గొన్నారు.

వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పైపులైన్ లీకేజీ అవుతున్న దృశ్యం

ఎస్ఆర్‌బిసి కాలనీలో నీటి ఎద్దడి

ప్రజాశక్తి - అవుకు : అవుకు పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో గత రెండ్రోజులుగా నీటి ఎద్దడి నెలకొంది. కాలనీకి వెళ్లే పైప్‌లైన్ లీకేజ్ కావడంతో నీళ్లు రావడంలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. నీటి కోసం కొళాయిలు తప్ప మరే మార్గం లేదని, కాలనీలో కొళాయి నీళ్లు వస్తేనే దాహం తీరుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లీకేజీ పైప్‌లైన్‌ను సరిచేసి నీటిని అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కాటసాని కమీషన్ల రింగులో

కొట్టుకుపోయిన రింగు రోడ్డు : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

కాటసాని కమీషన్ల రింగులో బనగానపల్లె రింగు రోడ్డు కొట్టుకుపోయిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని బోయపేట, జండే వాలే మసీదు ఏరియా, ఖాజీవాడ, నాయి బ్రాహ్మణ కాలనీలలో టిడిపి ప్రజాగళం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో జయజ్యోతి, రామ్‌కో, పెన్నా సిమెంట్స్, అల్ట్రాటెక్, పాణ్యం సిమెంట్స్, ప్రియా సిమెంట్స్ వంటి ఫ్యాక్టరీలతో పాటు, నాపరాతి పరిశ్రమలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయని, దీంతో పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టిడిపి పాలనలో రింగురోడ్డును మంజూరు చేయించగా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కాంట్రాక్టర్‌ను బెదిరించి రింగ్ రోడ్డు లేకుండా చేశారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రింగ్ రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, అల్తాఫ్ హుస్సేన్, బోయ సురేష్, ఖాదర్ బాషా, కార్పెంటర్ షబ్బీర్, గౌండ బాబు, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, జనసేన నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి కుమార్తె బిసి మనోరమ అన్నారు. గురువారం అవుకు మండలం చనుగొండ్ల గ్రామంలో బిసి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం ఆమె ప్రజాగళం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కాశీపురం గ్రామంలో బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ ప్రజాగళం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డికి, నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

అట్టహాసంగా బీవీ నామినేషన్ దాఖలు

- బీవీ నిత్యారెడ్డి నామినేషన్

- భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి, బిజెపి, జనసేన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి (టిడిపి) నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పట్టణంలోని ఇందిరా నగర్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి సోమప్ప సర్కిల్ వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ వేసేందుకు టిడిపి అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డి వెంట ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌తో పాటు మరో ముగ్గురిని లోపలికి అనుమతించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఒ చిరంజీవికి బీవీ.జయనాగేశ్వర రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. బీవీ రెండు సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే బీవీ.జయనాగేశ్వర రెడ్డి సతీమణి నిత్యారెడ్డి కూడా నామినేషన్ వేశారు. ఆర్ఒ చిరంజీవికి నామినేషన్ పత్రాలు అందజేశారు. టిడిపి నాయకులు డాక్టర్ మాచాని సోమానాథ్, మిన్నెల్లా, దేవేంద్ర, పార్లపల్లి మల్లికార్జున, అయ్యాలప్ప, నజీర్ అహ్మద్, తోగటితోట నరసింహులు (బిజెపి), సప్పోగు భాస్కర్ (జనసేన), ముల్లా నజీమ, ఉమాదేవి, హైమావతి, విజిఎ.ఉషాలు బీవీ.జయనాగేశ్వర రెడ్డి, నిత్యా రెడ్డి వెంట నామినేషన్ వేయడానికి వెళ్లారు. టిడిపి నాయకులు తురేగల్ నజీర్ అహ్మద్, సుందర్ రాజు, రామదాసు గౌడ్, నాగరాజు గౌడ్, దయాసాగర్, రూపా జగదీష్, గురు రాజారావు దేశాయ్, మాధవ్ రావు దేశాయ్, కొండయ్య చౌదరి, రంగస్వామి గౌడ్, నేసే మల్లికార్జున, ఖాసీం వలీ, సలాం, కటారి రాజేంద్ర, దామ నరసింహులు, ధర్మపురం గోపాల్, రమేష్ నాయుడు, తిరుపతయ్య నాయుడు, మురళీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న టిడిపి అభ్యర్థి బీవీ

వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక నామినేషన్

- ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య హాజరు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుక నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఒ చిరంజీవికి బుట్టా రేణుక నామినేషన్ పత్రాలను అందజేశారు. బుట్టా రేణుకకు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ప్రపోజర్‌గా నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. ముందుగా వైసిపి కార్యాలయంలో బుట్టా రేణుక సర్వమత ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీ మధ్య సోమప్ప సర్కిల్‌కు చేరుకున్నారు. నామినేషన్ వేయడానికి ఆర్ఒ కార్యాలయానికి ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్రగౌడ్, వైసిపి లీగల్ సెల్ నాయకులు న్యాయవాది మదన్‌మోహన్ రెడ్డిలు బుట్టా రేణుక వెంట వెళ్లారు. వైసిపి నాయకులు బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతుల్, బుట్టా అమోగ్, బుట్టా యుగంధర్, బుట్టా నాగరాజు, నజీర్ అహ్మద్, నాగేష్ నాయుడు, బసిరెడ్డి, శివప్ప గౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, బుట్టా రంగయ్య, నక్కలమిట్ట శ్రీనివాసులు, నసీరుద్దీన్, శివ ప్రసాద్, విశ్వనాథ్, రమేష్, ముగతి విరుపాక్షి రెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసేందుకు వస్తున్న బుట్టా రేణుక

నేడు ఆలూరులో బాబు, షర్మిల బహిరంగ సభలు

- ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయండి

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరులో ఇండియా వేదిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల శుక్రవారం ఆలూరులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షులు బాబురావు కోరారు. ఆలూరులోని అతిథి హోటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి తొత్తుగా, మద్దతుగా తెలుపుతున్న పార్టీలను ఓడించాలని కోరారు. ఇండియా వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆలూరులో నిర్వహించే షర్మిల బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలిపారు.

ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పాతబస్టాండ్ ఆవరణలో బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు తమ భవిష్యత్తుకు గ్యారెంటీ కావాలంటే ఎన్‌డిఎ కూటమిలో టిడిపిని గెలిపించాలని కోరారు. ఆలూరులో జరిగే ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. జోనల్ ఇన్‌ఛార్జి ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి వీరభద్రగౌడ్ పాల్గొన్నారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, సురేష్ నాయుడు పేర్కొన్నారు. గురువారం తిప్పలదొడ్డి, కరణి, మల్లనాటి, చిరుతపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల పాలయిందని విమర్శించారు. రాష్ట్రంలో సంపద సృష్టించాలంటే చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమాలను అందిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో తాగునీటి సౌకర్యాలు కల్పించి, రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. నాయకులు మల్లయ్య, వీరేష్, గోవిందు పాల్గొన్నారు.

తాగునీరు ఇవ్వలేని స్థితిలో ఎమ్మెల్యే : రఘునాథ్ రెడ్డి

మంత్రాలయం : మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి గ్రామాల్లో తాగునీరు ఇవ్వలేని స్థితిలో ఉన్నారని టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మాధవరం మాజీ సర్పంచి ఎన్.రఘునాథ్ రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని వగరూరు గ్రామంలో 'ఇంటింటికి టిడిపి' నిర్వహించారు. వగరూరు రామిరెడ్డి తనయుడు పవన్ కుమార్‌తో కలిసి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' కరపత్రాలను అందజేసి వాటి గురించి వివరించారు. వగరూరు గ్రామానికి తాగునీరు కూడా ఇవ్వలేని వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈసారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాఘవేంద్ర రెడ్డిని గెలిపించాలని కోరారు. వీరారెడ్డి, గోపాల్, లింగప్ప, నరసింహులు, ఉరుకుందు, ఈరన్న, వెంకటేష్, ఈడిగ వెంకటేష్, కురువ నాగరాజు, నాగప్ప, ఆంజనేయులు, నల్లన్న, సన్నయ్య, అయ్యప్ప, ఏసన్న, మహాదేవ, పెద్ద రాఘప్ప, దస్తగిరి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని కమ్మలదిన్నె గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణా రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న హాజరయ్యారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేసి వాటి గురించి వివరించారు. కమ్మలదిన్నె గ్రామంలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివద్ధి శూన్యం అంటూ 15 సంవత్సరాలుగా బాలనాగి రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ చేయలేని అభివద్ధి రాఘవేంద్ర రెడ్డి ,ఎమ్మెల్యే గా గెలిచినా ఐదు సంవత్సరాల లోపు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం మరియు గ్రామ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌతాళం : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మంత్రాలయం : ప్రచారం నిర్వహిస్తున్న రఘునాథ్ రెడ్డి

నాయకులకు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

జగన్ పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగు

- వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

- బెల్డోన, తిమ్మాపురం, నగరడోన, రామదుర్గం గ్రామాల్లో విరుపాక్షికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - చిప్పగిరి

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలోని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. గురువారం వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో బెల్డోన, తిమ్మాపురం, నగరడోన, రామదుర్గం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసిపి ఆలూరు ఎన్నికల అబ్జర్వర్, జెసిఎస్ జిల్లా కన్వీనర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శశికళ హాజరయ్యారు. విరుపాక్షి రాక సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు హేమంత్, రామదుర్గం విక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువత బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, ఘనస్వాగతం పలికారు. పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడారు. జగన్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షం మాయమాటలు, కుతంత్రాలతో ముందుకొస్తుందని, అందరూ విజ్ఞతతో ఆలోచించి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓటేయాలని తెలిపారు. సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైసిపి మాజీ కన్వీనర్ ఓబులేసు, వైసిపి సీనియర్ నాయకులు సౌమ్యా రెడ్డి, ఉమాపతి చౌదరి, కోటిరెడ్డి, భీమ్ రెడ్డి, నాగేంద్ర, లోకనాథ్, మాజీ ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్ లక్ష్యం

- సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ

ప్రజాశక్తి - కౌతాళం

అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామి రెడ్డి సతీమణి గిరిజమ్మ, అనూష, వీణ, కుమారి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్ తెలిపారు. గురువారం మండలంలోని చూడి, ఎరిగేరి, తోవి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వై.బాల నాగిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. నెరవేర్చలేని హామీలిచ్చి అమలు చేయకుండా ప్రజలకు మోసం చేయడం టిడిపికే చెల్లిందని విమర్శించారు. నియోజకవర్గంలో రైతులకు సాగునీరు, విద్యాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. రమేష్, నాగరాజు, ఉప్పలప్ప, శరణ, నీలకంఠ రెడ్డి, గోవిందు, తోవి నరసప్ప, పాల్ దినకరన్, అవతారం, రాముడు, దాట్ల సుబ్బరాజు, అనిల్, మరి గౌడ్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు యేసు రత్నం రణధీర్

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో నేతలు

ప్రజాశక్తి - గడివేముల

పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఏసురత్నం, నంద్యాల జిల్లా కమిటీ సభ్యుడు రణధీర్ కోరారు. గురువారం గడివేముల మండలంలోని సోమాపురం, ఆళ్లగడ్డ గ్రామాలలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం చేపట్టిన అనేక ఉద్యమాల గురించి ప్రజలకు వివరిస్తూ సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. గడివేముల మండలంలోని గని సోలార్‌లో రైతులకు నష్టపరిహారం గడియలేవుల గ్రామంలోని చెరువు సమస్యను పరిష్కరించి దళితులు, బీసీలకు న్యాయం చేసిందని, గతంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పొలాలు పోయిన రైతుల కోసం ఉద్యమించి రైతులకు నష్టపరిహారం ఇప్పించారని అన్నారు. అంతేకాకుండా కార్మికుల కోసం సిపిఎం ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ఇలాంటి ఉద్యమాలు చేసే నాయకులను అసెంబ్లీకి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, నాయక్, మద్దిలేటి, బాలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

చక్రపాణి రెడ్డికి మద్దతుగా తరలిన శ్రేణులు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున వాహనాల్లో బైకు ర్యాలీలుగా తరలి వెళ్లారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకట్రాంరెడ్డి, బండి ఆత్మకూరు నుండి కడమ కాల్వ నుండి మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాగాల వెంకటరమణ, రాగాలబాబులు, ఈర్నపా డు నుండి పిట్టం పెద్దరాం సుబ్బారెడ్డి, సంత జుటూరు గ్రామం నుండి కొంగిస శివ భూమా రఘునాథరెడ్డి, డి మౌలాలి అశోక్ రెడ్డి, పెద్దదేవలాపురం గ్రామం నుండి భూరం శివలింగం డి చిన్నబాబు ఆధ్వర్యంలో శ్రేణులు ఆత్మకూరుకు తరలి వెళ్లారు.

తరలి వెళ్తున్న వైసిపి శ్రేణులు

బుడ్డా నామినేషన్‌తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఆత్మకూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ చేస్తున్న కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వి మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భోజనంలో సంత జుటూరు గ్రామం నుండి లాయర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ ఎలగల రామచంద్రుడు ఆధ్వర్యంలో వెంగల్ రెడ్డి పేట గ్రామం నుండి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమల కాలం నుండి మద్ది గారి బలరాముడు మద్ది గారి మదన భూపాల్ పెద్దదేవలాపురం నుండి సుగాలి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి మద్దతుగా పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళు తరలి వెళ్లారు. ఎర్రగుంట్ల గ్రామం నుండి డి సిద్దయ్య జగన్మోహన్ రెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు.

.బుడ్డా నామినేషన్‌లో మిడుతూరు నేతలు

మిడుతూరు : ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖాతా రమేష్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంబాల ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మంచాలకట్ట భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

తరలి వెళ్తున్న మిడుతూరు, బండి ఆత్మకూరు టిడిపి శ్రేణులు

గెలిపిస్తే సాగునీరు ఇస్తాం

టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి

ప్రజలతో వెళ్తున్న శబరి

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య

ప్రజాశక్తి - కొత్తపల్లి

టిడిపిని గెలిపిస్తే గ్రామాల్లో ఉన్న రైతుల ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి తెలిపారు. గురువారం కొత్తపల్లి మండలంలోని చిన్న గుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, సింగరాజుపల్లి, శివపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరు నిలపలేని దౌర్భాగ్య పరిస్థితి ఈ పాలకులది అన్నారు. చెంతనే కష్ణమ్మ ఉన్న రైతుల పొలాలకు సాగునీరు, గ్రామాల్లో ఉన్న ప్రజలకు తాగు నీరు లేక చుక్క నీటి కోసం చుక్కలు చూపిస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, నాగ శేషన్న యాదవ్, శివారెడ్డి, రాజు, గంగన్న, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించండి : గిత్త జయసూర్య

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : టిడిపిని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. గురువారం నందికొట్కూరు నియోజకవర్గం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో టిడిపి నాయకులు గౌరు మురళీధర్ రెడ్డి, జయరాం రెడ్డి ఆధ్వర్యంలో టీడీపి నాయకులు మాండ్ర లింగారెడ్డి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి రషీద్ అహ్మద్, తస్లీమ్, ముత్తుజ, ఉబేదుల్లా బేక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - గడివేముల : మండల కేంద్రం గడివేములలో గురువారం నాడు 80 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. గడివేముల మండల టిడిపి సీనియర్ నాయకుడు బిడుదురి సీతారామిరెడ్డి, వంగాల వెంకటేశ్వర రెడ్డి, వంగాల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నంది కొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపిలోకి చేరిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బిడుదూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, మాజీ వైస్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, బట్టల షాపు ఎల్లప్ప, ఎక్స్ ఆర్మీ జమాల్ బాషా తదితరులు ఉన్నారు.

టిడిపిలో చేరిన వారితో గౌరు వెంకట్ రెడ్డి

ముత్యాలపాడులో పలువురు వైసిపిని వీడి టిడిపిలో చేరిక

చాగలమర్రి : వైసిపి డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని నియోజకవర్గ టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్‌లు తెలిపారు.గురువారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మాజీ ఎంపిపి మస్తాన్,మాజీ సర్పంచ్ స్వప్న,చిన్నదస్తగిరి,జింకల బాబు,ఖాధర్ వళి,ప్రభాకర్,మాబు సేన్, పౌలు, కిరణ్, దావీద్,చిన్న మస్తాన్, మరో 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరాయి. వీరికి భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ లు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషా,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని మళ్లీ గెలిపించాలి : ధార సుధీర్

ప్రచారం చేస్తున్న ధార సుధీర్

ప్రజాశక్తి - పాములపాడు

ప్రతి ఇంటికి పథకాల అందించిన వైసిపిని మళ్లీ గెలిపించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధారా సుధీర్ ప్రజలను కోరారు. గురువారం మండలంలోని పెంచికల పల్లె, మద్దూరు, కృష్ణానగర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అన్యాయని విద్య వైద్యానికి పెద్దపీట వేసి రాష్ట్రంలో పెను మార్పులు తెచ్చారని రాష్ట్ర అభివృద్ధి కొరకై మళ్లీ వైసీపీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి, ఎంపీటీసీ బషీర్ అహ్మద్, నాయకులు జబ్బర్, విజయసింహారెడ్డి, వైసీపీ మండల కార్యదర్శి మధుసూదన్ రావు, వైస్ ప్రెసిడెంట్ మాలిక్ బాష, సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, నాయకులు చౌడయ్య,ప్రతాపరెడ్డి, మహానంది రెడ్డి, బాలసుబ్బారెడ్డి,ఎల్లా గౌడ్, వి రమణ,బాలేశ్వర్‌రెడ్డి, చలమారెడ్డి, కమలాకర్, బాలు నాయక్,శివలింగం పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుగ్గన, చైర్మన్ చలం రెడ్డి

బుగ్గన రాజన్నను గెలిపించండి

- ఎంపీపీ బుగ్గన, చైర్మన్ చలం రెడ్డి, బుగ్గన అర్జున్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల : మండలం ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బుగ్గన రాజన్న(రాజేంద్రనాథ్ రెడ్డి)ను గెలిపించాలని బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. గురువారం నాడు బేతంచెర్ల పట్టణం, ఆర్ఎస్ రంగాపురంలలో ఇంటింటా, పట్టణంలో చలం రెడ్డి, రంగాపురంలో సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణం నుండి గ్రామాల వరకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని వారు తెలిపారు. గూని నాగరాజు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, వైబి శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి పట్టణంలో మాజీ ఎంపిటిసి పెద్దిరాజు 36వ బూత్‌లో మాజీ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుగ్గన రాజేంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పెద్దయ్య, ప్రసాదు, జయరాముడు, నాగరాజు,తిమ్మయ్య పాల్గొన్నారు.

పాములపాడు తహశీల్దార్‌గా వెంకటరమణ

ప్రజాశక్తి - పాములపాడు

పాముల పాడు తహశీల్దారుగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి నెలలో జరిగిన బదిలీల్లో భాగంగా పాములపాడు తాసిల్దారుగా పనిచేస్తున్న రత్న రాధిక అనంతపురం జిల్లాకు వెళ్లారు పాములపాడు డిప్యూటీ తాసిల్దార్‌గా పని చేస్తున్న పటాన్ బాబుకు ఫుల్ అడిషనల్ ఇన్చార్జిగా పనిచేశారు. విజయవాడ ఎండోమెంట్ నుండి నూతన తాసిల్దా రుగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న ఆర్థర్

కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి : ఆర్థర్

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తాను ఎప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం అని, తాను మంచి చేశాను అనుకుంటే ఓటు వేసి గెలిపించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గురువారం కొత్తపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మండలం లోని 50 కుటుంబాలు ఎమ్మెల్యే ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోగూరు ఆర్థర్, ఎపి కాంగ్రెస్ విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ మొహమ్మద్ షరీఫ్,తాటిపాడు ఉస్మాన్ బాషా,ఓబులేష్, కొత్తపల్లి మండల సీపీఐ కార్యదర్శి వెంకటశివుడు, సీపీఐ ప్రతాప్, పాతకోట రమేష్,భీమ లింగం, లోకన్న,సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వాల్మీకి నగర్ నందు వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపికి చెందిన 100 కుటుంబాలు బరబొడ్ల బాబు కుటుంబ సభ్యులు వైసిపిలో చేరారు. సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బోయ శేఖర్, అల్లురి క్రిష్ణ, కోకిల రమణారెడ్డి, యం.డి ఫయాజ్, జి.యం నూర్ అహ్మద్, జి.యం చాంద్ బాష తదీతరులు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిద్ధార్థ రెడ్డి

వైభవంగా సీతారాముల రథోత్సవం

ప్రజాశక్తి - పగిడ్యాల : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం పగిడ్యాలలో గురువారం సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవానికి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు

- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్లన్నీ రద్దీ
- ట్రాఫిక్‌ను మళ్లించిన పోలీసులు
- డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో బందోబస్తు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థులుగా వైసిపి నుంచి బుట్టా రేణుక, టిడిపి నుంచి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ టిడిపి, వైసిపి శ్రేణులతో పాటు జనంతో కిక్కిరిసిపోయాయి. వైఎస్ఆర్ సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు, కూరగాయల మార్కెట్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు, పోలీసు స్టేషన్ నుంచి సోమప్ప సర్కిల్‌కు వెళ్లే దారిని మూసేశారు. రాకపోకలను దారి మళ్లించారు. ట్రాఫిక్ రద్దీగా మారింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీగా మారింది. టిడిపి, వైసిపి నాయకులు ఒకేరోజు నామినేషన్ వేయడంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. డీఎస్పీ సీతారామయ్య, సిఐ మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి, ప్రసాద్, ఎస్ఐ రమేష్ బాబు, శరత్ కుమార్ రెడ్డి, మహేష్ కుమార్, వేణు గోపాల్ రాజు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్‌కు మళ్లిస్తున్న పోలీసు సిబ్బంది

ఆదోనిలో మొదటి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - ఆదోని : ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బీఎస్పీ అభ్యర్థి మొదటి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నిబంధనలను పాటిస్తూ అనుచరులతో కలిసి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆసియా భాను అమ్లివాలె తన నామినేషన్ పత్రాలను ఆదోని 146 అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోనిలో ట్రాఫిక్ సమస్య వేధిస్తోందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం చేపడతామని తెలిపారు. దళిత, క్రైస్తవులకు ప్రత్యేకంగా శ్మశానం కోసం స్థలం కేటాయింపు, వివాహ శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయిస్తామని వివరించారు. దశాబ్ద కాలంగా టిడిపి, వైసిపిలు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి స్వలాభం చూసుకున్నాయని విమర్శించారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తే సంక్షేమం, అభివృద్ధిని చేసి చూపిస్తామని అన్నారు. బీఎస్పీ ఇన్‌ఛార్జీ ఫయాజ్, నాయకులు ఉన్నారు.

'నవోదయ'లో ప్రేరణ ఉత్సవాలు

- ప్రిన్సిపల్ పద్మావతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని బనవాసి జవహర్ నవో దయ విద్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవాలు -2024 నిర్వహిస్తు న్నట్లు నవోదయ ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర మానవ వనరుల శాఖ 'ప్రేరణ' పేరుతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞాశాలి, విజ్ఞానవంతులు, బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి, వారికి వారం రోజుల పాటు గుజరాత్ రాష్ట్రంలోని ప్రధాని నరేంద్రమోడీ చదివిన పాఠశాలలో 9 అంశాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవాలు ఈనెల 19న (కర్నూలు), 20న (నంద్యాల) జిల్లా వారికి కర్నూలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతాయని చెప్పారు. స్కూల్ స్థాయిలో విజేతల వివరాలు తప్పనిసరిగా ప్రేరణ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. వారి స్కూల్‌తో లాగిన్ అయ్యి ఆన్‌లైన్ చేయాలన్నారు. విజేతల వివరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరణతో పంపాలన్నారు. ఉదయం 9 గంటలకు నవోదయ స్కూల్‌కు హాజరు కావాలన్నారు.

నామినేషన్‌కు ఐదుగురికే అనుమతి

- సహాయక రిటర్నింగ్ అధికారి శ్రీధర్ మూర్తి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు తహశీల్దార్ కార్యాలయంలోకి కేవలం ఐదుగురికే అనుమతి ఉంటుందని ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి శ్రీధర్ మూర్తి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని చెప్పారు. మొత్తం 8 నామినేషన్ల సెట్లను పార్టీల నాయకులు తీసుకెళ్లినట్లు తెలిపారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని, నిబంధనలను పాటించాలని సూచించారు. అభ్యర్థుల మద్దతు దారులను రాఘవేంద్ర సర్కిల్ వద్ద ఆపేస్తామని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ పార్టీల అభ్యర్థులు సహకరించాలని కోరారు.

టిడిపితో స్నేహ పూర్వక పోటీ

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఈ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగానైనా, ఇండిపెండెంట్‌గానైనా టిడిపితో స్నేహ పూర్వక పోటీ ఉంటుందని, వాల్మీకి రాముడును బరిలో నిలబెట్టి సత్తా ఏమిటో చూపిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తం రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కలుదేవకుంట గ్రామ సమీపంలో ఉన్న బిజెపి కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి బిజెపిని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ప్రచార కార్యక్రమాలు జరిగినా సమాచారం కానీ, ఆహ్వానం కానీ లేదని చెప్పారు. చంద్రబాబుకు మోడీ మద్దతు కావాలి కానీ, ఇక్కడి టిడిపి అభ్యర్థికి తమ మద్దతు అవసరం లేనట్లు ఉందని తెలిపారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో బాలకృష్ణ పర్యటన గురించి కూడా తమకు సమాచారం లేదని చెప్పారు. బాలకృష్ణ కేవలం టిడిపి అభ్యర్థుల గెలుపు కోసమే రోడ్ షోకు వచ్చారని, ఆదోనిలో పోటీలో ఉన్న బిజెపి అభ్యర్థి కోసం ప్రచారం చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఇదేనా కూటమి నిబంధన అని ప్రశ్నించారు. ఐదేళ్లు వైసిపిలో ఉంటూ పదవులు అనుభవించి ప్రస్తుతం టిడిపి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థికి తాము కనిపించడం లేదని విమర్శించారు. బిజెపి కేంద్ర పెద్దలతో, రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరితో మాట్లాడి అసెంబ్లీ ఎన్నికల్లో స్నేహ పూర్వక పోటీ ఇస్తామని తెలిపారు. అనుమతి ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేసి సత్తా చాటుతామని చెప్పారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కురువ రాముడు, కోసిగి మండల అధ్యక్షులు బి.రాముడు, పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి.మేరీ, కౌతాళం మండల అధ్యక్షులు సి.యంకప్ప, కోసిగి ఎంపిటిసి నరసమ్మ, కోలమాన్‌పేట ఎంపిటిసి అయ్యమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పురుషోత్తం రెడ్డి

చందాకు వెళితే వైసిపి కండువా వేశారు

- మిట్టాసోమాపురం గ్రామస్తులు

పార్టీ మారలేదని తెలుపుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - నందవరం

చర్చి చందా కోసం వెళితే వైసిపి కండువా వేశారని మిట్టాసోమాపురం గ్రామస్తులు దేవ సహాయం, పెద్ద లింగన్న, పోలయ్య, రత్నమయ్య, లాజరు, యోహాను తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. మిట్టా సోమాపురం గ్రామం నుంచి చర్చి చందా ఇప్పిస్తామని చెప్పి వైసిపి నాయకులు పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లారని, చందా కోసం తమకు వైసిపి కండువాలు కప్పి వైసిపిలో చేరారని తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. తాము ఆ నిర్ణయాన్ని తప్పుబట్టామని, వెంటనే అక్కడి నుంచి రావడం కూడా జరిగిందని చెప్పారు. తాము మొదటి నుంచి టిడిపిలో ఉన్నామని, మున్ముందు కూడా టిడిపిలో కొనసాగుతామని తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని చెప్పారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఖాసీంవలీ, టిడిపి సీనియర్ నాయకులు వెంకట రామిరెడ్డి, చిన్న రాముడు, గడ్డం నారాయణరెడ్డి, వీరేష్, రామలింగడు, లింగన్న, భాస్కర్ పాల్గొన్నారు.

షర్మిల బస్సు యాత్రను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య

ప్రజాశక్తి - ఆదోని

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల ఈనెల 19న చేపట్టే బస్సుయాత్రను జయప్రదం చేయాలని కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య కోరారు. గురువారం రమేష్ యాదవ్ అధ్యక్షతన వంశీ చైతన్య నర్సింగ్ హోమ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలూరు నుంచి ఆదోని మీదుగా ఆలూరు రోడ్డులో కల్లుబావి వద్ద శ్రీలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్లులో మధ్యాహ్నం బస చేసి విశ్రాంతి తీసుకుంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు శ్రీనివాస్ భవన్ సర్కిల్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం సమీపంలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఇచ్చే 9 గ్యారెంటీలను వివరిస్తారన్నారు. ఇండియా వేదిక మిత్రపక్ష నాయకులు, పట్టణ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి విజయానికి కృషి చేయాలని కోరారు. అంతకుముందు రమేష్ యాదవ్ కాంగ్రెస్ కండువా వేసుకున్నారు. నాయకులు నీలకంఠప్ప, దేవిశెట్టి ప్రకాష్, దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, రామనాయుడు, హనుమంతు ఉన్నారు.

ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య ఆధ్వర్యంలో కండువా వేసుకున్న రమేష్ యాదవ్

సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ బందోబస్తు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవడంతో సబ్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలో చుట్టుపక్కల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కార్యాలయం ముందు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

వైసిపితోనే అభివృద్ధి

వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు : గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే వైసిపికి ఓటు వేసి వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి కోరారు. గురువారం మండలంలోని హనుమాపురం, రాగిమాన్‌దొడ్డి గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంతో నమ్మకంతో బాలనాగిరెడ్డిని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, నాలుగో సారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పూజారి ఈరన్న, పెద్దయ్య, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, వెంకప్ప స్వామి, రమేష్, జయకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే వైసిపికి ఓటేయాలి

- ఎంపిపి లవకుశ ఈరన్న

ప్రజాశక్తి - కోసిగి : సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటేయాలని కోసిగి ఎంపిపి లవకుశ ఈరన్న, వైసిపి నాయకులు ముకుంద కృష్ణమూర్తి, గానుగ వీరస్వామి, కొరివి నాగరాజు, మూసయ్య కోరారు. గురువారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జ్ మురళీమోహన్ రెడ్డిల ఆదేశాల మేరకు కోసిగిలోని 1, 8వ వార్డుల్లో వైసిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించామని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మరో ఓటు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కామన్‌దొడ్డి వీరేష్, పూల వీరస్వామి, బాపురం అంజి, కట్టెల నరసింహులు, తిమ్మయ్య, లక్ష్మన్న, వీరారెడ్డి, బుగేని వీరేష్, దొర వెంకటేష్, యూసుఫ్, హుస్సేని పాల్గొన్నారు.

కోసిగి : ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

అభివృద్ధికి దూరంగా కల్లూరు

-గెలిపిస్తే అభివద్ధి చేసి చూపుతాం-తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
-సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గత కొన్నేళ్లుగా కల్లూరు అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని, ఇది కేవలం పాలకుల నిర్లక్ష్యమేనిని పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ అన్నారు. గురువారం నగరంలోని కల్లూరులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కల్లూరులో ఇంటింటికి కరపత్రాన్ని పంచుతూ తిరిగారు. సిపిఎంకు ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ కల్లూరు కర్నూలు మున్సిపాలిటీలో చేర్చి దశాబ్దాలు పైబడినా నేటికీ కల్లూరు వాసులకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. రోజు మార్చి రోజు తాగునీరు వస్తుందన్నారు. గతంలో సిపిఎం ఎమ్మెల్యేగా గఫూర్ నేతృత్వంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కూడా కేటాయించి ఉంచారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రజల కష్టాల్ని ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేశారన్నారు. తద్వారా తాగునీటికి ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తోందని విమర్శించారు. తమను గెలిపిస్తే రోజు మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికంగా కల్లూరు నుంచి దేవనగర్‌కు వెళ్లే బ్రిడ్జిపై విద్యుత్ దీపాలు లేకపోవడంతో కారు చీకటి తమ్ముకోవడంతో రాత్రివేళ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. పసుల ఆసుపత్రి నుండి మెయిన్ రోడ్డుకు రోడ్డు సౌకర్యాన్ని అభివద్ధి చేయాలన్నారు. కల్లూరు పిహెచ్‌సిలో జనాభా కు అనుగుణంగా వైద్యులను, సిబ్బంది సంఖ్యను పెంచాలని, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత కల్లూరులో డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకుందన్నారు. తద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల వీధిలైట్లు వెలగడం లేదని కల్వర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తనను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అండగా ఉండి అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఏం రాజశేఖర్ నాయకులు రమణమూర్తి నాగరాజు సుధాకర్ అప్ప గోవిందు వెంకటరాముడు శీను వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కల్లూరు ప్రచారంలో సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ , కళాకారులు, కార్యకర్తలు

ఃసమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రఫీ

ఉద్యోగ అర్హతకు నైపుణ్యమే ప్రధానం

ప్రజాశక్తి - పాణ్యం

ఉద్యోగ అర్హతకు నైపుణ్యమే ప్రాధాన్యమని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. మండలంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో 'క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ రీసనింగ్' అంశంపై పది రోజుల సర్టిఫికేషన్ ప్రోగ్రాం గురువారం ప్రారంభమైంది. విశాఖపట్నంకు చెందిన టాలెంట్ షైన్ ట్రైనింగ్ సంస్థ అనుబంధంతో ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. సంస్థ శిక్షకులు ప్రొఫెసర్ రఫీ మాట్లాడుతూ ట్రైనింగ్‌తో పాటు నిరంతరం ప్రాక్టీస్ ఆవశ్యకతను విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ డేవిడ్ సుకీర్తి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు పార్లమెంటుకు మూడు నామినేషన్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాల్లో గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. కర్నూలు పార్లమెంటు స్థానానికి మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కర్నూలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు, టిడిపి రెండవ అభ్యర్థిగా కె.జయసుధ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా టి.బీచుపల్లి నామినేషన్ దాఖలు చేసినట్లు కర్నూలు పార్లమెంటు రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడించారు

రాతిదూలం పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలిలో సీతారాముల కళ్యాణ రథోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన దేశపు ఎద్దుల రాతి దూలం పోటీలను వైసిపికి జిల్లా వింగ్ కార్యదర్శి మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో ఇలాంటి పోటీలను చూడడానికి దూరప్రాంతం వెళ్లేవారని ప్రస్తుతం అన్ని గ్రామాల్లో పండుగలకు, పబ్బాలకు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల వల్ల గ్రామాలలో నూతన ఉత్సవం ఏర్పడుతుందన్నారు. రాతి దూలం పోటీలలో పాల్గొన్న ఎడ్ల జతలకు బహుమతులను వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గిరి గట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఇజిఎస్ లో టిఎఎఫ్ఏలకు అందని వేతనాలు

ప్రజాశక్తి-తుగ్గలి

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలు వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఉపాధి పథకాన్ని పకడ్బందీగా చేయాలని, వలసలను ఆపాలని, కూలీలకు పనులు కల్పించాలని ఒక ప్రక్క చెపుతున్నప్పటికీ వాటిని అమలుపరిచే ఉపాధి సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడం విచారకరం. పనులు చేసి వేతనాలు రాకపోతే ఎలా అని సిబ్బంది తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. గతంలో సక్రమంగా వేతనాలు వచ్చేవని, ప్రస్తుతం వేతనాలు సక్రమంగా రావడం లేదని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్ఆర్ఇ జిఎస్‌లో పనిచేస్తున్న టెక్నికల్ లో ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే వేతనాలు అందే విధంగా చొరవ తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

నేడు డయల్ యువర్ డిపిటిఒ

ప్రజాశక్తి-కర్నూలు5 కార్పొరేషన్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలోని కర్నూలు జిల్లా లోని డిపోలలో నెలకొన్న ప్రయాణికులకు బస్టాండ్లలో సౌకర్యాలు, ఇతర సమస్యలపై 19న ఉదయం 11 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపిటిఇఒ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నామని కర్నూలు ప్రజా రవాణా అధికారి టి శ్రీనివాసులు గురువారం ప్రకటనల పేర్కొన్నారు. ప్రయాణికులు తమ ప్రయాణ సమయంలో ఎదుర్కొనే సమస్యలను 9959225787 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పార్కుల అభివృద్ధికి సిపిఎం అభ్యర్థికి ఓటు వేయాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం 34వ వార్డులో గురువారం ఉదయం 7-30 గంటల నుంచి 10-00 గంటల వరకు కృష్ణారెడ్డినగర్, గణేష్‌నగర్, బృందావన్ నగర్లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని వేయించి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్కు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని,మూడు రోజులకు ఒకసారి తాగునీరు వస్తోంది. తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలనీ కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సి. గురుశేఖర్, మాజీ కార్పొరేటర్ సి. చలపతి మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు. రియాజ్. రజక వృత్తిదారుల సంఘం న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న పిఎస్.రాధాకృష్ణ , గురుశేఖర్

శ్రీశైలంలో గెలిచేది టిడిపినే

ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం నియోజవర్గంలో గెలిచేది టిడిపినే అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ఆత్మకూరు గౌడు బంకు సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది చంద్రబాబు నాయుడు కూటమేనని శ్రీశైలం నియోజవర్గంలోనూ టిడిపి విజయం తథ్యమని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దోపిడీకి నిలయంగా మారిందన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి వైపు తీసుకెళ్తే జగన్ రెడ్డి ప్రభుత్వం అప్పుల వైపు తీసుకుని వెళ్లిందన్నారు. సిట్టింగు ఎమ్మెల్యే చేయని అరాచకాలు లేవన్నారు. శ్రీశైలం దేవస్థానం పరిధిలో పనిచేసే కాంట్రాక్టు వర్కర్లకు నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. శ్రీశైలం మల్లన్నకు భక్తులు వేసే కానుకలనుండి అక్కడ అవుట్‌సోర్సింగ్ గా పనిచేస్తున్న ఒక్కో సిబ్బందికి వేతనాలు దాదాపు రూ.18 వేలు దేవస్థానం చెల్లిస్తుండగా ఎమ్మెల్యే తనయుడు పేరుతో ఉన్న కార్తిక ఏజెన్సీ కార్మికులకు నెలకు ఒక్కొక్కరితో రూ.9వేలు చెల్లిస్తూ కార్మికులకు మోసం చేస్తున్నారని ఆరోపించారు. వరదరాజ స్వామి ప్రాజెక్టుకు శ్రీశైలం నుండి లిస్టు ద్వారా సాగునీరు అందిస్తానని లేకుంటే ఎన్నికల్లో పోటీ చేయబోనని గత ఎన్నికల ముందు అసత్య ప్రచారాలు చేసి గెలుపొందిన చక్రపాణి రెడ్డికి నేడు పోటీ చేసే అర్హత ఉందా అనిప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఓ ప్రైవేటు బ్యాంకును ఏర్పాటు చేసి ఆ బ్యాంకు ద్వారా రూ.కోట్ల ప్రజల సొమ్మును స్వాహా చేసిన చరిత్ర శిల్పాకే ఉందన్నారు. మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, బుడ్డా శైలజ, ఎమ్మార్పీఎస్, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి